# ఇండియన్ పాలిటీ

## రాజ్యాంగ సభ – నిర్మాణం, రచన

**1.** 1947 భారత స్వాతంత్య్ర చట్టం ప్రకారం భారతదేశాన్ని ఏ తేదీ నుంచి ఒక స్వతంత్ర సార్వభౌమాధికార రాజ్యంగా ప్రకటించారు?

1) 1950 జనవరి 26
2) 1949 నవంబరు 26
3) 1948 జూన్ 30
4) 1947 ఆగస్టు 15

**2.** 1946 నవంబరులో రాజ్యాంగ నిర్మాణ సభను దేని ఆధారంగా ఏర్పాటు చేశారు?

1) క్రిప్స్ ప్రతిపాదనలు
2) వేవెల్ పథకం
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) ఆగస్ట్ ప్రతిపాదన

**3.** రాజ్యాంగ సభకు సంబంధించిన ముఖ్య సంఘటనలను, వాటి తేదీలతో జతపరచండి.

A) 29 ఆగస్టు 1947 — I) రాజ్యాంగ నిర్మాణ సభ ప్రథమ సమావేశం
B) 26 నవంబరు 1949 — II) నెహ్రూ ఆశయాల తీర్మానాన్ని ప్రవేశపెట్టడం
C) 9 డిసెంబరు 1946 — III) రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటు
D) 13 డిసెంబరు 1946 — IV) రాజ్యాంగానికి రాజ్యాంగసభ ఆమోదం

1) A-III, B-IV, C-I, D-II
2) A-II, B-IV, C-I, D-III
3) A-III, B-I, C-IV, D-II
4) A-II, B-I, C-IV, D-III

**4.** కిందివాటిలో సరైనవాటిని గుర్తించండి.

A) రాజ్యాంగ సభలో మొత్తం సభ్యుల సంఖ్య 389.
B) రాజ్యాంగ సభ ప్రథమ సమావేశానికి 211 మంది సభ్యులే హాజరయ్యారు.
C) 1946 డిసెంబరు 11న రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడిగా హెచ్.సి.ముఖర్జీ ఎన్నికయ్యారు.
D) రాజ్యాంగ సభ చివరి సమావేశం జరిగిన తేదీ 1950 జనవరి 24.

1) A, B, C
2) A, B, D
3) A, C
4) అన్నీ సరైనవే

**5.** ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ కింద ఏ పరిశీలన పద్ధతిలో చర్చించింది?

1) Phrase by Phrase
2) Clause by Clause
3) Sentence by Sentence
4) Phrase by Phrase, Clause by Clause

**6.** రాజ్యాంగం అమలుకు జనవరి 26వ తేదీని నిర్ణయించడానికి కారణం ఏమిటి?

1) రాజ్యాంగ రచన మొత్తం ఈ రోజునే పూర్తయ్యింది.
2) రాజ్యాంగ ప్రవేశికను ఈ రోజే ఆమోదించారు.
3) రచనా కమిటీ ప్రథమంగా సమావేశమైన రోజు.
4) పూర్ణ స్వరాజ్ దినోత్సవాన్ని ఈ రోజునే జరుపుకునేవారు.

**7.** రాజ్యాంగ సభలోని ప్రముఖ సభ్యులైన సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రొఫెసర్ కె.టి.షా, హెచ్.వి.కామత్ ఏ విభాగం నుంచి సభకు ప్రాతినిధ్యం వహించారు?

1) హిందూ మహాసభ

2) అఖిల భారత జమీందార్ల సంఘం

3) మైనారిటీలు

4) రాజకీయ నేపథ్యంలేని మేధావి వర్గం

**8.** **ప్రతిపాదన (A):** స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించడం, దేశానికి సాధారణ శాసనాలు చేయడం లాంటి రెండు విధులను రాజ్యాంగ సభ నిర్వర్తించింది.

**హేతువు (R):** రాజ్యాంగ సభ రాజ్యాంగ నిర్మాణ సంస్థగా సమావేశమైనప్పుడు బాబూ రాజేంద్రప్రసాద్, శాసన సంస్థగా సమావేశమైనప్పుడు జి.వి.మౌలాంకర్ అధ్యక్షత వహించేవారు.

1) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ.

2) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ కాదు.

3) A సరైంది కానీ R తప్పు.

4) A తప్పు కానీ R సరైంది.

**9.** భారత రాజ్యాంగంలోని ఎక్కువ అంశాలను ఏ చట్టం నుంచి గ్రహించారు?

1) 1935 భారత ప్రభుత్వ చట్టం
2) 1947 భారత ప్రభుత్వ చట్టం
3) 1858 భారత ప్రభుత్వ చట్టం
4) 1853 చార్టర్ చట్టం

**10.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) సర్ బి.ఎన్.రావ్ | I) రాజ్యాంగ సభ తాత్కాలిక అధ్యక్షుడు |
| B) డా॥ సచ్చిదానంద సిన్హా | II) రాజ్యాంగ సభ తాత్కాలిక ఉపాధ్యక్షుడు |
| C) హెచ్.వి.ఆర్.అయ్యంగార్ | III) రాజ్యాంగ సభ సలహాదారు |
| D) ఫ్రాంక్ ఆంటోని | IV) రాజ్యాంగ సభ కార్యదర్శి |

1) A-III, B-IV, C-I, D-II
2) A-III, B-I, C-IV, D-II
3) A-II, B-I, C-IV, D-III
4) A-II, B-I, C-III, D-IV

**11.** భారత రాజ్యాంగ పరిషత్తు చిహ్నం ఏమిటి?

1) కమలం 2) సింహం 3) అశోకుని ధర్మచక్రం 4) ఏనుగు

**12.** ప్రేమ్ బెహారి నారాయణ్ రైజ్దా, నందలాల్ బోస్ ఎవరు?

1) రాజ్యాంగ రచనా కమిటీ మెంబర్ సెక్రటరీలు

2) డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు రాజ్యాంగ విషయాల సలహాదారులు

3) రాజ్యాంగాన్ని తమ చేత్తో రాసినవారు, రాజ్యాంగ ప్రతిని అందంగా తీర్చిదిద్దిన ఆర్టిస్ట్

4) రచనా కమిటీలో చివరి వరకు కొనసాగిన సభ్యులు

**13.** రాజ్యాంగ సభ ఆమోదం పొందిన రాజ్యాంగం ఏ భాషలో ఉంది?

1) హిందీ
2) ఇంగ్లిష్
3) హిందీ – ఇంగ్లిష్‌ల మిశ్రమం
4) దేవనాగరి లిపిలోని హిందీ

**14.** రాజ్యాంగ సభ గురించి విమర్శించిన వ్యక్తులను, వారి విమర్శలతో జతపరచండి.

A) గ్రాన్విల్ ఆస్టిన్ — I) మెజారిటీ కమ్యూనిటీకి ప్రాతినిధ్యం వహించింది

B) లార్డ్ విస్కౌంట్ సైమన్ — II) భారతీయుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ఆటంకంగా మారింది

C) విన్‌స్టన్ చర్చిల్ — III) సభ కాంగ్రెస్‌గా, కాంగ్రెస్ ఇండియాగా ఉంది.

D) జయప్రకాశ్ — IV) ఒక హిందువుల సంస్థ నారాయణ్

1) A-III, B-I, C-IV, D-II
2) A-II, B-IV, C-I, D-III
3) A-III, B-IV, C-I, D-II
4) A-II, B-I, C-IV, D-III

**15.** 'ప్రపంచంలోని రాజ్యాంగాలను కొల్లగొట్టి భారత రాజ్యాంగాన్ని రూపొందించినందుకు గర్వపడుతున్నాను' అని ప్రకటించింది ఎవరు?

1) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) సర్దార్ వల్లభాయ్ పటేల్
4) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

**16.** భారత రాజ్యాంగ రచనకు పట్టిన సమయం ఎంత?

1) 2 సంవత్సరాల 11 నెలల 28 రోజులు
2) 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు
3) 1 సంవత్సరం 10 నెలల 18 రోజులు
4) 1 సంవత్సరం 10 నెలల 28 రోజులు

**17.** కిందివారిలో రాజ్యాంగ సభకు ఎంపికైన తెలుగువారు ఎవరు?

A) టంగుటూరి ప్రకాశం, బి.పట్టాభి సీతారామయ్య

B) కళా వెంకట్రావు, నీలం సంజీవరెడ్డి

C) కల్లూరి సుబ్బారావు, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

D) ఎం. సత్యనారాయణ, రాజా రంగారావు

1) A, B  2) B, C  3) A, C  4) A, B, C, D

**18.** రాజ్యాంగ దినోత్సవం (Samvidhan divas/ Constitution day) ఏ రోజున జరుపుకుంటున్నారు?

1) నవంబరు 26  2) డిసెంబరు 9  3) జనవరి 26  4) ఆగస్టు 15

**19.** కిందివాటిలో రాజ్యాంగ సభకు సంబంధించి సరికానిది?

A) 1946 డిసెంబరు 9 నుంచి 1947 ఆగస్టు 15 వరకు రాజ్యాంగ విధులను మాత్రమే నెరవేర్చింది.

B) 1947 ఆగస్టు 15 నుంచి 1949 నవంబరు 26 వరకు రాజ్యాంగ తయారీ విధులను నిర్వర్తించడంతోపాటు తాత్కాలిక పార్లమెంట్‌గా కూడా వ్యవహరించింది.

C) 1949 నవంబరు 26 నుంచి 1952 మే 14 వరకు తాత్కాలిక పార్లమెంటుగా మాత్రమే శాసన విధులను నిర్వర్తించింది.

1) A మాత్రమే  2) B మాత్రమే  3) B, C  4) పైవన్నీ సరైనవే

**20.** 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగంలో ........, .........., ...... ఉన్నాయి.

1) 395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్లు, 22 భాగాలు
2) 390 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్లు, 20 భాగాలు
3) 415 ఆర్టికల్స్, 12 షెడ్యూళ్లు, 18 భాగాలు
4) 395 ఆర్టికల్స్, 12 షెడ్యూళ్లు, 22 భాగాలు

**21.** కిందివాటిలో రాజ్యాంగ సభకు సంబంధించి తప్పుగా పేర్కొన్నది ఏది?

A) జాతీయ జెండాను 1947 జులై 22న ఆమోదించింది.

B) జాతీయ గీతాన్ని, జాతీయ గేయాన్ని 1950 జనవరి 24న ఆమోదించింది.

C) 1950 జనవరి 24న డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్‌ను ప్రథమ రాష్ట్రపతిగా ఎన్నుకుంది.

1) B మాత్రమే 2) A మాత్రమే 3) C మాత్రమే 4) అన్నీ సరైనవే

**22.** రాజ్యాంగ రచనకు మొత్తం ఎంత ఖర్చు అయ్యింది?

1) రూ. 74 లక్షలు 2) రూ. 84 లక్షలు 3) రూ. 64 లక్షలు 4) రూ. 54 లక్షలు

**23.** 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికను సవరించారు (ఏకైక సవరణ). దీని ద్వారా చేర్చిన కొత్త పదాలేవి?

1) సామ్యవాద, లౌకిక, సమగ్రత 2) సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర

3) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం 4) న్యాయం, సమగ్రత, సమానత్వం

**24.** భారత రాజ్యాంగ ప్రవేశిక ఏమని ప్రారంభమవుతుంది?

1) భరతజాతికి చెందిన మేము... 2) సింధు నాగరికతా ప్రజలమైన మేము...

3) భారతదేశ ప్రజలమైన మేము... 4) హిందూస్థాన్ ప్రజలమైన మేము...

**25.** ఏ కేసులో సుప్రీంకోర్టు "ఆర్టికల్ 368 ద్వారా పార్లమెంట్ రాజ్యాంగ సవరణాధికారాన్ని కలిగి ఉన్నప్పటికీ, అది రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చరాదు" అని ప్రకటించింది?

1) గోలక్‌నాథ్ కేసు 2) సజ్జన్ సింగ్ కేసు

3) కేశవానంద భారతి కేసు 4) మినర్వా మిల్స్ కేసు

**26.** రాజ్యాధినేతను ప్రజలు ఎన్నుకునే విధానాన్ని ఏమంటారు?

1) సామ్యవాదం 2) లౌకికవాదం 3) ప్రజాస్వామ్యం 4) గణతంత్రం (రిపబ్లిక్)

**27.** భారత రాజ్యాంగంపై విమర్శలను, వాటి కర్తలతో జతపరచండి.

A) కె.ఎం. మున్షీ I) ఐరావతంతో పోల్చారు

B) గ్రీన్‌విలే ఆస్టిన్ II) న్యాయవాదుల స్వర్గం

C) ఐవర్ జెన్నింగ్స్ III) అందమైన అతుకుల బొంత

D) హెచ్.వి. కామత్ IV) పొలిటికల్ హోరోస్కోప్

1) A-IV, B-III, C-II, D-I 2) A-I, B-II, C-III, D-IV

3) A-I, B-III, C-II, D-IV 4) A-I, B-III, C-IV, D-II

**28.** భారతదేశం ఒక .......

1) నాస్తిక రాజ్యం (Atheistic State) 2) మతప్రాతిపదిక రాజ్యం (Theocratic State)

3) లౌకిక రాజ్యం 4) కమ్యూనిస్ట్ రాజ్యం

**29.** కిందివాటిలో భారత రాజ్యాంగంలో పేర్కొనని లక్షణం ఏది?

1) సమగ్ర, స్వతంత్ర న్యాయశాఖ 2) లౌకిక రాజ్యం, ఏకపౌరసత్వం

3) మత ప్రాతిపదికన చట్టసభల రిజర్వేషన్లు 4) సార్వజనీన వయోజన ఓటుహక్కు

**30.** స్వతంత్ర భారతదేశంలో ఏర్పాటైన మొదటి కేబినెట్ (1947)లో లేనివారు ఎవరు?

A) బి.ఆర్. అంబేడ్కర్, జగ్జీవన్‌రాం

B) బాబూ రాజేంద్ర ప్రసాద్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

C) వి.ఎన్. గాడ్గిల్, శ్యాంప్రసాద్ ముఖర్జీ

D) సి.రాజగోపాలాచారి, లియాఖత్ ఆలీఖాన్

1) B, C 2) B మాత్రమే 3) D మాత్రమే 4) C మాత్రమే

**31.** ప్రవేశికను రాజ్యాంగానికి గుర్తింపు పత్రంగా అభివర్ణించింది ఎవరు?

1) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 2) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

3) కె.ఎం.మున్షీ 4) ఎన్.ఎ.పాల్కీవాలా

## జవాబులు

1-4; 2-3; 3-1; 4-4; 5-4; 6-4; 7-4; 8-1; 9-1; 10-2; 11-4; 12-3; 13-2; 14-3; 15-1; 16-2; 17-4; 18-1; 19-4; 20-1; 21-4; 22-3; 23-1; 24-3; 25-3; 26-4; 27-1; 28-3; 29-3; 30-3; 31-4.

**రచయిత: టి. రామకృష్ణ**

www.eenadupratibha.net
www.eenadupratibha.net